ఎక్కడ పని చేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుంది

నార్కోటిక్ బ్యూరో ఎస్పి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ కోటగుళ్లలో ప్రత్యేక పూజలు



2 లో

సూర్య
దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 6 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 10



# ఆర్గానిక్ పంటల సాగు ద్వారా రైతులకు అధిక లాభాలు

త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

తాళ్లపూసపల్లిలో సేంద్రీయ వ్యవసాయ శిక్షణ కేంద్రం ప్రారంభించిన గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్

పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్



కేసముద్రం, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య): ఆర్గానిక్ పంటల సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చునని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, తాళ్లపూస పల్లి గ్రామంలో మిగతా 2లో..



# గురుభ్యోనమః


ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్: సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్న పేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, మిగతా 2లో..







## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్: గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులు పాఠశాల హెచ్ఎం వనజలత ఉపాధ్యాయులు బద్రు నాయక్, ప్రవీణ లను శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ను ఆదర్శంగా తీసుకొని ఎదగాలన్నారు. సమాజంలో గురువు స్థానం చాలా గొప్పదన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, మంచి అలవాట్లు నేర్పిస్తూ సమాజంలో వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తారన్నారు. స్నేహ సేవ యూత్ అధ్యక్షుడు భావండ్లపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో గుల్లపల్లి విద్యాసాగర్ స్థానిక నాయకులు అడుప మహేష్, ఈర్ల రాజేందర్, కొత్తపల్లి యాదగిరి, సీనియర్ రిపోర్టర్ బూజగుండ్ల సంతోష్, ఆర్మూర్ కుమార్, బొల్లె సాంబయ్య, ఎండి అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడ పని చేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుంది



గణపురం సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య:వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ తో ప్రత్యేక అనుబంధం ఉంటుందని హైదరాబాద్ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. గురువారం ఆయన తో పాటు హైకోర్టు అడ్వకేట్ కశ్యప్ కోటగుళ్లను సందర్శించి నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు



అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటగుళ్లతో తమకు ప్రత్యేక అనుబంధం ఉందని వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా కోటగుళ్ల గోశాల గోమాతలకు పండ్లను అందజేశారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సాయి చైతన్య కశ్యప్ లను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## ఆర్గానిక్ పంటల సాగు ద్వారా

# రైతులకు అధిక లాభాలు

మొదటి పేజీ తరువాయి..

నూకల రఘునాథరెడ్డి, అభినవ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి/సేంద్రీయ వ్యవసాయ శిక్షణ కేంద్రమును గవర్నర్ ఇంద్రసేనారెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ ఇంద్రసేనారెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అభినవ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలు, సేంద్రియ వ్యవసాయం సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించడానికి వచ్చిన త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి డ్రోన్ పథకం ద్వారా సులభతరమైన పద్ధతిలో వ్యవసాయం చేయడం కోసం సబ్సిడీ ద్వారా డ్రోన్ తదితర పరికరాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.ప్రస్తుత కాలంలో ప్రకృతి వ్యవసాయం చాలా అవసరమని,ఆర్గానిక్ పంటల సాగు ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని అన్నారు.ప్రతి ఒక్కరు సేంద్రియ ఎరువులు ద్వారా పండించిన





పంటలను తీసుకోవడం వలన ఆరోగ్యంగా,దృఢంగా ఉంటారని గవర్నర్ తెలిపారు.పూర్వకాలంలో ఇదే పద్ధతులను కొనసాగించారని,పాడి పశు సంపద కలిగిన కుటుంబాలు చాల సంతోషంగా ఉంటాయని ఆయన తెలిపారు.త్రిపుర, ఇతర రాష్ట్రాలలో సైతం ఆర్గానిక్ పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తారని, ప్రధానమంత్రి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని, ఆయన చేసే ప్రతి కార్యక్రమాల్లో ఆర్గానిక్ తో కూడిన వంటకాలు భోజనం కల్పిస్తారని గవర్నర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.అంతకు ముందు డ్రోన్ టెక్నాలజీతో ఆధునిక వ్యవసాయ పద్ధతులను చేపడుతున్న గుర్రం మమత,కుంట అమృత చేస్తున్న కార్యక్రమాలను గవర్నర్ పరిశీలించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్,ఆర్డీవో అలివేలు, కార్యక్రమం నిర్వాహకులు జైపాల్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ వ్యవస్థాపకులు డాక్టర్ సుభాష్ పాలేకర్ శిష్యులు విజయరామ్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఏ డి ఏ శ్రీనివాస్, విద్యుత్ శాఖ డిఈఈ విజయ్ కుమార్, శాస్త్రవేత్త క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గురుభ్యోనమ:

మొదటి పేజీ తరువాయి..

కె. ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటే గురువులు ఎంతో సంతోషపడతారని పేర్కొన్నారు. ప్రతి విజేత కూడా తన విజయానికి కారణం గురువులే అని చెబుతుంటారని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేది ఉపాధ్యాయులేనని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను మరింత మెరుగు పరిచే విధంగా గురువులు తోడ్పాటునందించి ఉన్నత స్థాయికి చేరడంలో కృషి చేస్తారన్నారు. కరోనా సమయంలో పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇవ్వడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నవారికి అభి నం దనలు తెలియజేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది గురువు లేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి రావడంలో ఉపాధ్యా యుల సహకారం కూడా ఎంత ఉందన్నారు. రాబోయే రోజులలో కొత్త వరంగల్ ను చూడబోతున్నారని తెలిపారు. కొత్త వరంగల్ ను చూడడంలో ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఉండాలన్నారు. ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీలను అత్యంత పారదర్శకంగా నిర్వహించుకున్నామని పేర్కొన్నారు. గురుపూజో త్సవం సందర్భంగా సభాధ్యక్షత వహించడం చాలా సంతోషకరంగా ఉంద న్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే అది ఉపాధ్యాయులతోనే సాధ్యమని పేర్కొన్నారు. సమాజంలోని వివిధ వర్గాలు ఉపాధ్యాయుల పైన ఎంతో నమ్మకం కలిగి ఉంటారని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఈ స్థాయిలో ఉండడానికి తన గురువులే కారణమని తెలిపారు. తాను డాక్టర్ అవుదామని అనుకున్నానని, కానీ కాలేకపోయానని చెప్పారు. తన గురువు కొమురయ్య జాతీయస్థాయి లో క్రీడాకారునిగా రాణించేలా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.



ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించే విద్యనే అన్ని రంగాల్లో రాణించేలా తోడ్పడుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించాలంటే ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమని పేర్కొన్నారు . జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్రగతి నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి వివరించారు. ఉత్తమ పని తీరుతో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 31మంది ఉపాధ్యాయులను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించి అభినందనలు తెలిపా రు. కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కుటుంబాన్ని పరామర్శించిన కూడా మాజి డైరెక్టర్ బిల్లా యాదగిరి



వేలేరు సెప్టెంబర్ 05 సూర్య న్యూస్ : మండలకేంద్రంలోని నిరుపేద కుటుంబనికి చేందిన ముడేపు చంద్రమ్మ ఇటివల అనారోగ్యంతో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న కూడా మాజి డైరెక్టర్ బిల్లా యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సహయంగా 50 కిలోల బియ్యంను అందించారు.బిల్లా యాదగిరి మాట్లాడుతూ ని త్యం ప్రజలు బాగోగులు చూస్తూ ప్రజలకు అండగా నిలుస్తూ ఆపదలో ఉన్న వారికి తోచిన సాయం చేస్తూ అనునిత్యం వేలేరు మండల ప్రజల ప్రక్షా న నిలబడతనని అన్నారు.ఈ కార్యక్రమం లో గోసంగి కుల సంఘ సభ్యులు కుమర్(పాస్టర్) నరేష్ ,నర్సయ్యా, రాజయ్యా ,భద్ర య్య రాజయ్య కాంగ్రేస్ పార్టీ నాయకులు సంపత్ రెడ్డి,రాజయ్య, చేంద్రమో గిళి, రాములు, రాజయ్య, కాలనీవాసులు సురేష్, తిరుపతి, రాజశేఖర్, విరయ్య, రామ్ యూత్ కాంగ్రేస్ నాయకులు మహిపాల్, శ్రీను, శ్రావణ్,రాకేష్, శ్రీకాంత్, సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్లోన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### పంచాయతీ కార్యదర్శి కోడెపాక నరేష్



గీసుగొండ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హావేలి గ్రామంలో గురువారం గణేష్ మండపాల నిర్వాహకులతో గ్రామ పంచాయతీ కార్యదర్శి కోడెపాక నరేష్ ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడో తేదీన గణేష్ చవితి సందర్భంగా గణేష్ మండపాల దగ్గర విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మండపాల వద్ద మైకులు రాత్రి 10 గంటల వరకే వినియోగించాలని, నిర్వాహకులు సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



గీసుగొండ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మనుగొండ గ్రామానికి చెందిన కారంపొడి రాములు, బండ సారయ్య గార్ల కుటుంబాలకు,ఇటీవల మృతి చెంది ఎంబాడి చేరాలు కుటుంబ సభ్యులకు సమాజ సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డీ పంపిన ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి కొమ్ము శ్రీకాంత్ బాధిత కుటుంబాలకు అందచేసిఆయా కుటుంబాలను పరామర్శించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ రాజు ,కునమల్ల అనిల్, కందికొండ సాంబయ్య, పేర్ల రవి, గాడుదుల కొమురయ్య, గాడుదుల బొంద్యాలు, మర్రి కోటి,ఎంబాడి మహేందర్, తోట కమలాకర్, కంబాల అశోక్, గుర్రం మల్లేష్,మండ చంద్రమౌళి, కాయిత అఖిల్,కొమ్ము పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - వైద్యాధికారిడా.రవి

మరిపెడ,సెప్టెంబర్ 05,మేజర్ న్యూస్(సూర్య): పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.రవి సూచించారు.మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మండ లంలో సీతారాం తండ,బాల్ని ధర్మారం,ఉల్లేపల్లి, ఎల్లం పేట జమ్మికుంట తండ,చిల్లంచర్ల బుర్కి తండ,తానంచెర్ల గ్రామా లలో మరియు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ గురుకులల్లో మరిపెడ మున్సిపాలిటీ 13 వార్డు మరియు మైనారిటీ కాలనీ ల లో వైద్యశిబిరాలు నిర్వహించారు.ఈ శిబిరాల్లో మొత్తం 280మందికి పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ప్రజలు ఈ సీజన్ లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని,దోమలు, ఈగ లు ఇంటి పరిసరాల్లో లేకుండా జాగ్రత్త పడాలని, జ్వరాలు ఏమైనా వస్తే స్థానిక వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల,సిరి,సాయి శ్రీ,సూపర్ వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యు లు, నర్సయ్య,ఏఎన్ఎంలు పద్మ,రాములమ్మ, మోహినమ్మ ,నాగమణి,శ్రీదేవి ఝాన్సీ, రోజమణి ,ఆశాలు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన నవీన్



మరిపెడ,సెప్టెంబర్ 05,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రిటైర్డ్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ హజి దస్తగిరి ఇటీవల మృతి చెందారు.వారి కుటుంబాన్ని జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పరా మర్శించారు. వారి కుటుంబ సభ్యులు యాకుబ్ పాషా,అక్తర్ పాషా, సత్తార్ పాషా,లను ఓదార్చి ధైర్యం చెప్పి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు రేఖ వెంకటేస్వర్లు,సయ్యద్ లతీఫ్,ఫైజ్ ఖాన్,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వర్షాలకు డివిజన్‌లో విద్యుత్ శాఖ భారీ నష్టం



మరిపెడ, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య):భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లాలోని తొర్రుర్ డివిజన్ లో విద్యుత్తు శాఖకి తీవ్ర నష్టం వాటిల్లినట్టు కార్పొరేట్ కార్యాలయ చీఫ్ ఇంజనీర్ (నోడల్ అధికారి) కే ఎన్ గుట్ట వెల్లడించారు.ఈ భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాలోనే అత్యధికంగా విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్న మైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తొర్రుర్ డివిజన్ పరిధిలోని మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి,బీచ్ రాజు పల్లి,సీతారాం తండా తో పాటు పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. పోల్స్,విరిగిన ట్రాన్స్ఫార్మర్స్ లను పరిశీలించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు,డిటిఆర్ లు వరదలకు దెబ్బతిన్నాయ న్నా రు. తోర్రుర్ డివిజన్ పరిధిలో మొత్తం 33 కేవీ 38స్తంభాలు,11కేవీ 366 స్తంభాలు, విరిగి పోయన్నారు.11మీటర్ల స్తంభాలు 400 స్తంభాలు రవాణా కావలిసిందన్నారు.107 ట్రాన్స్ఫా ర్మర్స్ వరదల్లో మునిగిపోయాయి.స్తంభాలు ,ఏర క్షన్ చేయాలి మొత్తం సుమారు కోటి రూపాయలు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.ఆయన వెంట మహబూబాబాద్ ఎస్ ఈ నరేష్,తొర్రుర్ డివిజనల్ ఇంజినీర్ మధుసూదన్,మరీపెడ ఏఈ పావని,సిబ్బంది ఉన్నారు.

## ఎంప్లాయిస్ సంఘ్ జోనల్ యూత్ కమిటీ మెంబర్‌గా పాక రాజ్ కుమార్



కాజీపేట సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేటకు చెందిన దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ లోకో రన్నింగ్ బ్రాంచ్ వర్కింగ్ చైర్మన్ గా పాక రాజ్ కుమార్ ను ఎంప్లాయిస్ సంఘ్ జోన ల్ యూత్ కమిటీ మెం బర్ గా నియమిస్తున్నట్లు ఎంప్లాయిస్ సంఘ్ జాయింట్ జనరల్ సెక్రెటరీ శ్రీ భరణి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంప్లాయిస్ సంఘ్ నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, రైల్వే కార్మికుల సేవకై రాజ్ కుమార్ చేస్తున్న కృషికిగాను అతని సేవలను జోనల్ స్థాయిలో వినియోగించాలని జోనల్ యూత్ కమిటీ మెంబర్ గా నియమిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పాక రాజ్ కుమార్ మాట్లాడుతూ తన సేవలకు గుర్తింపుగా తనకు జోనల్ బాధ్యతలను అప్పగించినందుకు జోనల్ నాయకత్వానికి మరియు తనను జోనల్ కు సిఫారసు చేసిన డివిజనల్ నాయకత్వానికి, ఈ నియామకానికి సహకరించిన కాజీపేట నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ జోనల్ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు, డిసెంబర్ లో జరగనున్న రైల్వే కార్మికుల సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికలలో కష్టపడి పనిచేసి సంఘ్ చేసిన సేవలను కార్మికులకు తెలియచెప్పి ఎన్నికల్లో డాక్టర్ మర్రి రాఘవయ్య ఆధ్వర్యంలో సంఘ్ గెలుపుకు నా శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు.

## తెలంగాణ సంప్రదాయ ఆచారంగా ఆకట్టుకున్న ఒగ్గు కథ

### శ్వేతార్క గణపతికి ఘనమైన వేడుక

కాజీపేట సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): 2024 గణపతి నవరా త్రోత్సవ, కళ్యాణోత్సవ వేడుకలను స్వయంభూ శ్రీ శ్వేతార్కమూల గణపతి దేవాలయంలో 5వ రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రధానంగా తెలంగాణ సంప్రదాయానికి సంబంధించిన ఒగ్గు కథను సిద్దిపేట జిల్లా కొమురవెల్లి దేవస్థానం ఒగ్గు పూజారులు సింగారపు రాజకుమార్, జక్కుల రాజమల్లు, బల్కం సూర్య, భూమయ్య, కుంటి నరసయ్య తదితర ఒగ్గు కళాకారులు రంగురంగులతో పెద్ద పట్నం వేసి భక్తులకు గణపతి జననం ఒగ్గు కథను వినిపించారు. ప్రజలంతా బాగుండాలని, అందరి ఆరోగ్యాలు సుఖంగా ఉండాలని కోరుతూ చక్కటి నృత్యం చేస్తూ పాటలు పాడుతూ భక్తులను అలరించారు. అంతకుముందుగా శ్వేతార్క గణపతిని విశేష గుళాలు వర్ణంతో అభిషేకించి అలంకరించడం జరిగింది. బ్రహ్మశ్రీ ఐనవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో దేవాలయ అర్చకులు శ్రీ స్వామివారికి అలంకారములు చేశారు. బ్రహ్మశ్రీ త్రిగుళ్ళ శ్రీనివాస్ శర్మ, జోషి మల్లికార్జున శర్మ , మహేష్ శర్మ , గజవాడ అనంతాచార్యులు మరియు అయినవోలు సాయి కృష్ణ శర్మ పాల్గొని అభిషేక క్రతువును నిర్వహించారు. మంచి వృక్షముల నుంచి సేకరించబడిన గులలుతొ అభిషేకం చేశారు. ఈ అభిషేకము చేయడం వలన మరియు అట్టి బొట్టును ప్రతిరోజు ధారణ చేయడం వలన చర్మ సంబంధమైన



వ్యాధులు తొలగడమే కాకుండా నుదుట ఉండే ఆజ్ఞా చక్రం కూడా సరిగ్గా పని చేస్తుందని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవముల ఇన్చార్జి తుమ్మ శ్రీనివాస్, దీక్షా స్వాముల ఇంచార్జి దేవలపల్లి సదానందం పాల్గొన్నారు. దేవాలయం తరపునుండి మేనేజర్ లక్క రవి, పి ఆర్ ఓ మణిదీప్, కార్యదర్శి అరుణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం ఇవ్వాలి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కురవి సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య): చెరువులు కుంటలు తెగి మట్టి ఇసుక మేట వేసిన పొలాలకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం అతి భారీ వర్షాల వలన అయ్యగారిపల్లి కందికొండ మోదుగుల గూడెం సూదనపల్లి చెరువులు కుంటలకు గండిపడగా సిపిఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎడతెరిపి లేని అతి భారీ వర్షాల వలన చెరువులకు కుంటలకు గండిపడి ఇసుక మట్టి పొలాలలో మేట పెట్టడం వలన ఎకరా, రెండు ఎకరాలు ఉన్న దళిత, గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు.మేట మట్టిని తీసివేయడానికి భారీగా ఖర్చు కావడమే కాక వానాకాలం, యాసంగి పంటను నష్టపోవడం జరుగుతుందని రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని ఆయన అన్నారు. మత్స్యకారులు చెరువులలో పెట్టుబడి పెట్టి చేపలు పోయడం, గండి పడటంతో చేపలన్ని వెళ్ళిపోయి తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు. కూలిపోయిన ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని కోరారు. తెగిన



చెరువులు కుంటలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుర్ర సమ్మయ్య కన్నె వెంకన్న, పోలేపాక వెంకన్న కందుల యాకయ్య, బొల్లు వెంకన్న, గజ్జి చంద్రయ్య, జి అనిల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోతులదాడి మహిళకు గాయాలు



కమలాపూర్ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలో గురువారం ఉదయం ఒక్కసారే కోతులు పనిచేసుకుంటున్న మహిళపై దాడి చేయడం వలన జక్కు లావణ్య (47) మహిళకు చేయి విరిగింది. చికిత్స నిమిత్తం మహిళను హనుమకొండకు తరలించారు. గతకొద్ది కాలంగా గ్రామాలలో కోతుల దాడులలో అనేకమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాటి నుండి ప్రజలను కాపాడుటకు అధికారులు వాటిని అడవి ప్రాంతాలకు తరలించుటకు కృషిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సెప్టెంబర్ 9 వరకు దోస్త్ ప్రత్యేక దశ కౌన్సిలింగ్

గీసుగొండ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): డిగ్రీ 2024-2025 విద్యా సంవత్సరానికి ఇంత వరకు నమోదు చేసుకోని విద్యార్థులు,ఎమ్ సెట్ లో సీట్ రాని వారు సెప్టెంబర్ 9వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని ఎస్. ఎస్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కొక్కొండ శ్రీకాంత్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9963591463 నెంబర్ లో సంప్రదించలన్నారు.

## తక్కువ బరువు ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ

### 7-12 నెలల పిల్లల గృహ సందర్శన



జఫర్ గడ్, సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి గర్భిణీ స్త్రీ పోషక ఆహారం తీసుకోవాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించి పోషక ఆహారాన్ని అందించేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఏఎన్ఎం బేబీ రాణి, అంగన్వాడి టీచర్ ఎస్ రాజ కళ అన్నారు. ఈనెల ఒకటి నుండి ప్రారంభమైన పోషక మాసం సందర్భంగా జఫర్గడ్ టు అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో గురువారం తక్కువ బరువు ఉన్న పిల్లల ఇండ్లను సందర్శించినట్లు వారు తెలిపారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పోషకాహారాలు, పిల్లలకు అందించిన పోషకాహారాలపై గర్భిణీ స్త్రీలకు తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.



## పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్ష

### పి.ఎచ్.సి ఆద్వర్యంలో ధర్మారంలో వైద్యశిబిరం

### మండల వైద్యాధికారి డాక్టర్ దేవేందర్

గీసుగొండ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుగొండ పరిధిలోని ధర్మారం గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం, ఆంటీ లార్వల్ ఆపరేషన్,స్ప్రే నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ దేవేందర్ తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో దోమల పెరుగుదల వలన సంభవించు డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా మొదలగు సీజనల్ వ్యాధుల పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఇంటి చుట్టూ పరిసరాలన శుభ్ర పరుచుకోవాలని,దోమల పెరుగుదలను అరికట్టు చర్యల పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని సంప్రదించి తగిన మందులను,వైద్యసేవలను పొందాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరంలో వైద్య 62 మందికి పరీక్షలు నిర్వహించి, డెంగ్యూ, మలేరియా కిట్టు ల ద్వారా 8 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ నేహా,సూపర్వైజర్లు కిరణ్, పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ రఘు ప్రసాద్, ఏఎన్ఎంలు వినోద, కవిత ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మదర్ తెరిసా 27వ వర్ధంతి

కాజీపేట సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): కాజిపేట ఫాతిమానగర్ పారిష్ కౌన్సిల్ మథర్ థెరిసా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పునీత మాథర్ థెరిసా 27వ వర్ధంతి మరియు 8వ పునీత పట్ట వేడుకలకు ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని మథర్ థెరిసా విగ్రహానికి పూలమాల వేసి, నివాళీలు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పిఠాధిపతి మహా పూజ్యా డా. ఉడుముల బాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఎన్నివేల కోట్లు ఉన్న సమాజ సేవచేసే తత్వం లేకుంటే బ్రతికిన వృదానే, మథర్ థెరిసా లాంటి మహోన్నతమైన మాతృమూర్తి కదలాడిన నేలపై మనలో మార్పు రాకుంటే వృధా అని భావిస్తున్న. భవిష్యత్ తరాలకు హింస మార్గాలలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, మథర్ థెరిసా ఎంచుకున్న మార్గంలో రాబోవు తరాలు నడవాలని కోరుకున్నారు. మథర్ థెరిసా సేవ, జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ప్రచురణ చేసి విద్యార్థులకు బాల్య దశలోనే అభ్యసించేలా చేయాలని కోరారు. ప్రపంచంలో కల్మషంలేని ప్రేమ తల్లిది మాత్రమేనని నమ్మే వ్యక్తుల్లో నేను ఒకరినని,అటువంటి తల్లి పేరును ముందుగా పలుకుతూ మథర్ థెరిసా అని పిలుస్తున్నమాని గుర్తు చేశారు. 12ఏళ్ల వయసులోనే సేవ భావాన్ని కలిగి నిరుపేద, అనాధ పిల్లలకు అండగా ఉన్నటువంటి మథర్ థెరిస్సా వేడుకలో పాల్గొనడం చాలా చాలా సంతోషంగా ఉంది అని వారన్నారు. ఫాతిమనగర్ మథర్ థెరిసా విగ్రహ స్థలంలో ఉన్న పార్క్ అన్యాక్రాంత్యానికి గురైందని దృష్టికి తీసుకుని రావడంతో తక్షణమే ఓ్ఖ్రఅ, ఖ్వై అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపుతానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ని మత పెద్దలు, నిర్వాహాక కమిటీ సభ్యులు అందరు మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురువులు, మఠకన్యాలు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేలు ఇవ్వాలి

### రైతుల రూ.2 లక్షల రుణం బేషరత్తుగా మాఫీ చేయాలి

### ప్రజా సమస్యలపై పార్టీ కార్యకర్తలు కదలాలి

### ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

చెన్నారావుపేట సెప్టెంబర్ 5 (సూర్య మేజర్ న్యూస్): అధిక వర్షాలతో వరంగల్ జిల్లాలో సుమారు లక్ష ఎకరాల పంట నష్టం వాటిల్లిందని నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు కనీసం రూ.30 వేల పరిహారాన్ని అందించి ఆదుకోవాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ హామీ ప్రకారం భేషరతుగా రైతుల రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయాలని కుంటి సాకులతో అర్హులైన రైతుల రుణాలను మాఫీ చేయకపోవడం సరైనది కాదని అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో



ఆశలతో గత ప్రభుత్వాన్ని ఓడించి కొత్తగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఆశలను ఆడియాశలు చేసే విధంగా పాలన కొనసాగించడం సరైంది కాదన్నారు. ఈ క్రమంలో రుణమాఫీ పై ఆశతో రైతన్నలు ఓట్లేసారని కాని కుంటి సాకులతో రైతులందరి రుణాలు మాఫీ చేయకపోవడం అన్యాయమని ఇప్పటికైనా బేషరతుగా కుంటి సాకుల్ని చూపకుండా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సొసైటీలలో జరుగుతున్న అవినీతి అవకతవకలను అరికట్టి సంబంధిత బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. అధిక వర్షాలతో వివిధ వర్గాల ప్రజానీకం అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ప్రధానంగా రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలను వేస్తే చేతికందే దశలో అధిక వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని నష్టపోయిన రైతులకు ఎకరానికి కనీసం రూ.30 వేల పరిహారాన్ని అందించి ఆదుకోవాలని నిరాశ్రయులైన ప్రజలకు తగిన సహాయం అందించాలని కోరారు. ఈ క్రమంలో పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వర్షాలతో నష్టపోయిన వారిని పంటలను సందర్శించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు కన్నం వెంకన్న, మండల నాయకులు హట్యానాయక్, జన్ను సాంబయ్య, శీను, గోర్మియా, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో

# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 5 (మేజర్ న్యూస్): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, పాఠాలు బోధించడంతోపాటు మార్గదర్శకంగా ఉంటూ వారిలో స్ఫూర్తిని నింపాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు లతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర





పటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులకు మరియు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అందరికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అభినందించారు.విద్యార్థుల జీవితాలలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని వారికి పాఠాలు బోధించడంతోపాటు మార్గదర్శకంగా ఉంటూ వారిలో స్ఫూర్తిని నింపాలని అన్నారు. విద్యార్థులకు మంచి బోధన చేయడంతో పాటు విషయ పరిజ్ఞానం నేర్పించడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి మరో పదిమందికి సహాయం చేస్తారని పేర్కొన్నారు.



ఉపాధ్యాయులు విద్యార్థుల విషయంలో సత్ప్రవర్తనతో ఉండాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఓపికతో మంచి విషయాలను నేర్పించాలని విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయులు రియల్ హీరోగా నిలిచిపోతారని అదేవిధంగా విద్యార్థులు కూడా గొప్ప స్థాయికి ఎదిగితే తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ఉపాధ్యాయులు సంతోషిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ తన విద్యాభ్యాసంలో తమ ఉపాధ్యాయులతో ఉన్న సన్నిహిత్యాన్ని వారు నింపిన స్ఫూర్తిని, ఉపాధ్యాయులను గుర్తుచేసుకొని సంతోషించారు.తాను కూడా ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చానని, తాను చదువుకున్న పాఠశాల ప్రిన్సిపల్ అందించిన స్ఫూర్తితో ఐఏఎస్ సాధించానని విద్యార్థులకు సూచించారు. మారుమూల ప్రాంతాల్లో విద్యార్థు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించినటువంటి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంనకు ఎంపికైన 15 మంది ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలలతో సత్కరించి సర్టిఫికెట్ లను కలెక్టర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి పాణిని, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘల సభ్యులు, టీచర్లు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---



### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు



పరకాల ,సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం పరకాల పట్టణంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శారద విద్యాలయం హై స్కూల్ , ప్రభుత్వ జూనియర్ కళాశాల, చైతన్య మోడల్ స్కూల్, ప్రభుత్వ హైస్కూల్, సి ఎస్ ఐ స్కూల్ , ఆత్మకూర్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను గౌరవించడం మన బాధ్యత అన్నారు. చిన్ననాటి నుండి ఉపాధ్యాయులు చెప్పే బాటలో నడవడం ద్వారా మనము ఉన్నత స్థాయికి వెళ్తామని అన్నారు. విద్యార్థి చిన్ననాటి నుండే స్కూల్లో గాని కాలేజీలో గాని ఉపాధ్యాయులు చెప్పే చదువు మరియు క్రమశిక్షణ తో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ , పట్టణ కార్యదర్శి సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

---

## గురుకుల పాఠశాలలను సందర్శించిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి



రాయపర్తి ఆగస్టు 5(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రం లోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక వసతుల పట్ల ఆరా తీశారు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు వంటశాలలో వంటలను పరిశీలించి స్టాక్ వివరాలను తెలుసుకున్నారు అనంతరం పాఠశాలలోనే విద్యార్థులతో కలిసి ఆమెభోజనం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే నా దృష్టి తీసుకురావాలని సూచించారు పాఠశాలలోని విద్యార్థులు స్టాప్ వివరాలను తెలుసుకొని పలు సూచనలు సలహాలను అందించారు ఆమె వెంట పాఠశాల ప్రిన్సిపాల్ సరిత తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



---

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూ సేకరణ ప్రక్రియ, అటవీ రెవెన్యూ భూములు రీ కన్సలేషన్ తదితర అంశాలపై రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, రెవెన్యూ, ఇరిగేషన్ భూముల సమస్య పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి నివేదికలు అందచేయాలని సూచించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువలు నిర్మాణానికి బీర సాగర్ నుండి అవసరమైన ఇసుక కేటాయింపులు చేయాలని తెలిపారు. రెండో దశ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన అటవీ భూముల కొరకు పీసీసీఎఫ్ కు ఇరిగేషన్ ఎస్ ఈ ద్వారా ప్రతిపాదనలు అందచేయాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 4 మండలాల్లోని 45,280 ఎకరాల ఆయకట్టు సాగుకు నిరందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు అని, 14 చెరువులు ద్వారా 63 గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించబడుతుందని అన్నారు. అనంతరం అటవీ, రెవెన్యూ భూముల వివరాలను మండల వారిగా సర్వే నంబర్స్ ప్రకారం సమీక్షించారు. సమస్య శాశ్వత పరిష్కారానికి ఇరు శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని అన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి వసంత, ఆర్డిఓ మంగిలాల్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్, ఇరిగేషన్ ఈ ఈ యాదగిరి, మెగా ప్రాజెక్టు పిఓ పాషా, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పెంచికలపేటను , నీరుకుళ్ళ గ్రామపంచాయతీలను ఇలాగే కొనసాగించాలి

### మున్సిపాలిటీలో కలుప వద్దు

### ఏకగ్రీవ తీర్మానం చేసిన గ్రామస్తులు



ఆత్మకూర్ సెప్టెంబర్ 05, (సూర్య న్యూస్): పెంచికలపేట,నీరుకుళ్ళ గ్రామాలను గ్రామపంచాయతీలుగానే కొనసాగించాలని ఆయా గ్రామాల ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. గురువారం పెంచికలపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పెంచికలపేట,నీరుకుళ్ళ గ్రామపంచాయతీలలో ఏర్పాటుచేసిన గ్రామసభలో భాగంగా గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా గ్రామపంచాయతీ గానే కొనసాగించాలని ప్రజాభిప్రాయ సేకరణకు అధికారులకు వినతి అందించారు. మండల అధికారులు గ్రామసభలలో ఆత్మకూర్ కేంద్రంగా ఏర్పడే మున్సిపాలిటీలో కాకుండా పెంచికలపేట,నీరుకుళ్ళ గ్రామాలను గ్రామపంచాయతీలు గానే కొనసాగించాలని గ్రామ సభలో గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం మేరకు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శంభునిపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు



కమలాపూర్ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య : ప్రస్తుత సీజనల్ వ్యాధుల దృష్ట్యా కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామంలో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ,చికెన్ గునియా, మలేరియా,దోమ కాటు తో వచ్చే రోగాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ప్రతి రోజు డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తూ ఆయిల్ బాల్స్, టేమో పాస్ స్ప్రే, ఫాగింగ్ చేస్తూ వర్షం నీరు నిలవకుండా ఆంటీ లార్వాల్ దోమల నివారణకై తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్యాంపులో 73 మంది ప్రజలకు ఉచిత మందులు సరఫరా చేసి 15 మంది జ్వర బాధితులకు టెస్టులు చేయగా నెగిటివ్ వచ్చినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ అరుణ్ కుమార్, ఏఎన్ఎం లావణ్య, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, రాము, ఆశా కార్యకర్తలు రజిత, కావ్య, కోమల, రాణి,సంధ్య పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం




తొర్రూరు సెప్టెంబర్05 మేజర్ న్యూస్ (సూర్య): ఇంటర్నేషనల్ వాసవి వారోత్సవాల్లో భాగంగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ గారి ఆదేశాల మేరకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తొర్రూరు మండలం చిన్న వంగర ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల లోని ఉపాధ్యాయులను సన్మానించి అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ మరియుచిత్రపు లక్ష్మి కుమారి జ్ఞాపకార్థం పురుషోత్తం స్టీల్ లంచ్ బాక్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ తొర్రూర్ అధ్యక్షులు బిజ్జాల అనిల్ కుమార్ , కార్యదర్శి చిత్రపు పురుషోత్తం, వాసవి క్లబ్ చత్రపతి శివాజీ యూత్ తొర్రూర్ అధ్యక్షులు దాన సాయి తేజ , ప్రధాన కార్యదర్శి చిదూరాల నిఖిల్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### ప్రతి రైతుకు 25వేల నష్టపరిహారం అందించాలి

### మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్ సెప్టెంబర్ 05: మేజర్ న్యూస్ (సూర్య): ములకలపల్లి గ్రామంలో ఆకేరు నదిపై నిర్మించిన బ్రిడ్జి మరియు కొట్టుకుపోయిన పంట పొలాలను పరిశీలిస్తున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్.ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి 25వేల రుపాయలు చెల్లించాలని అదేవిధంగా ఇల్లు నష్టపోయిన ప్రతి కుటుంబానికి తక్షణమే ఇల్లు నిర్మించాలి వారి ఖర్చుల నిమిత్తం 25వేలు అందించాలని సర్టిఫికెట్లు ముఖ్యమైన పత్రలు అన్ని ప్రభుత్వమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధు, రేపాకుల.కృష్ణ, సామినేని.సతీష్, చాగర్లమూడి శీను, సిరికొండ బాబు,సిరికొండ రామచంద్రయ్య,కందుల మల్లికార్జున్,నల్ల వెంకన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలి

### ముదిరాజ్ లను బీసీఏలోకి మార్చాలి

### ఈనెల 8న చలో వరంగల్ కరపత్రాల ఆవిష్కరణ

జఫర్ గడ్, సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో ముదిరాజ్ కులస్తులను బీసీ ఏలోకి మారుస్తామని హామీ ఇచ్చారని హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలని ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మత్స్యకారుల సొసైటీ జఫర్గడ్ మండల అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్





పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాల నేపథ్యంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముదిరాజ్ లను బిసి (ఏ) గ్రూపులోకి మారుస్తూ జీవో నెంబర్ 15 తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. ముదిరాజ్ కులస్తుల భవిష్యత్తు తరాల కోసం ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ పార్టీ పై ఒత్తిడి తీసుకువచ్చి జీవో నెంబర్ 15 అమలు చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈనెల 8న జీవో నెంబర్ 15 అమలుకై అలాగే ముదిరాజుల డిమాండ్ల సాధనకై ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ముఖ్య నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్, సోమ నరసయ్య, భాష బోయిన సుధాకర్, కాట కుమార్, కుక్కల సారంగం, ముట్టుక ఎల్లయ్య, నీలం రాజయ్య ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణకు సహకరించాలి

చిట్యాల, సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్: వినియోగదారుల హక్కుల పరిరక్షణకు అధికారులు సహకరించాలని భూపాల పల్లి వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్షురాలు మేడిపల్లి సావిత్రి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అందరూ వినియోగదారులే అనే ప్రాతిపదికన, జాతీయ స్థాయి ఆదేశాల మేరకు వినియోగదారుల హక్కులు, వస్తు నాణ్యత పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం మేడిపల్లి సావిత్రి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 6 వ తేదీ వినియోగదారుల ప్రతినిధుల బాధ్యతలు, వినియోగదారుల సేవలలో భాగస్వామ్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల బాధ్యతలు అంశము పై దేశ వ్యాప్తంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత దేశంలో ప్రజలందరూ వినియోగదారులేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారుల హక్కుల పరిరక్షణ కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నిజామాబాద్ వ్యాపార లావాదేవీల్లో హైదరాబాద్ తరువాత, రెండవ స్థానం లో ఉన్న వినియోగదారుల హక్కుల పరిరక్షణ కు అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ల రాజు సీనియర్ అసిస్టెంట్ యం డి. మోబినుద్దీన్, జూనియర్ అసిస్టెంట్లు ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్, శివ ఎ యస్ వో సాయి, సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

## ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

చెన్నారావుపేట సెప్టెంబర్ 5 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్, ఎల్లాయగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ఎల్లాయ గూడెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగోతు భద్రయ్యలు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం





వారు మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్తు ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు రాణి, సత్యనారాయణ, యాకయ్య, పావని, సునీత, విష్ణు, జక్కుల జగదీష్, కొండపర్తి కృష్ణమోహన్, వల్ల వేణు, దామెర గణేష్, వైనాల రాజు, వీరాచారి, కోటేశ్వర్, మేడి రమేష్, బాలరాజు, చెరాలు, రమేష్ నాయక్, కుమారస్వామి, నవీన్, శ్రీను, వెంకటేశ్వర్లు, బద్రు, కళ్యాణ్, కవిత, పద్మ, సునీత, స్రవంతి, సంధ్య, రోజా, జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కౌట్ విద్యార్థికి ఆర్థిక సహాయం



కాజీపేట సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య): దక్షిణ మధ్య రైల్వే భారత్ స్కౌట్స్ గైడ్స్ సికింద్రాబాద్ డివిజన్ కాజీపేట స్కౌట్ (కబ్) విద్యార్థి ఇటీవల ప్రమాదానికి గురైన మడికొండ గ్రామానికి చెందిన కొలిపాక మనోభి రామ్ కోతుల భయం తో బిల్డింగ్ నుండి క్రిందికి దూకినాడు ఆతనిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని అమీర్పేట్ వెల్నెస్ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు అపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న తరుణం లో దక్షిణ మధ్య రైల్వే భారత్ స్కౌట్స్ గైడ్స్ సికింద్రాబాద్ డివిజన్ ఆద్వర్యం లో మనోభి రామ్ చికిత్స నిమిత్తం రూ.1,21, 800/- లను ఆర్గనేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. నవద్వీప ఛారిటబుల్ ఫౌండేషన్ తరపున రూ.20,000/- చెక్కును అందజేశారు. స్కౌట్ (కబ్) విద్యార్థి మనోభి రాము చికిత్స కోసం సహాయం చేయడానికి ముందుకు వచ్చి విరాళాలు సేకరించి తమ కుటుంబానికి అందించిన దక్షిణ మధ్య భారత్ స్కౌట్స్ గైడ్స్ సంస్థ వారికి మనోభి రామ్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రస్తుతం బాలుడు హన్మకొండ లోని హజారే హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ఈ కార్యక్రమంలో పొన్నాల సురేష్ బాబు, డానీయల్, రాజేష్, పి ఎస్ రావు, మంజుల వాణి, ఽప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు అందజేత

## ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 05 మేజర్ న్యూ సూర్య:భూపాలపల్లి నియోజకవర్గంలో గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విస్తృతంగా పర్యటించారు.భూపాలపల్లి మున్సిపాలిటీ, భూపాలపల్లి రూరల్, రేగొండ, కొత్తపల్లిగోరి, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 191 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ.1,91,22,156/- విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ నిలుస్తుందని కూడా తెలిపారు. ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అం





దుతున్నట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద, నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే సబ్సిడీ గ్యాస్, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలను కూడా మహిళల పేర్లమీదనే పంపిణీ చేస్తామన్నారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 5,మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.కమ లాకర్ ఆధ్వర్యంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్,బోధన సిబ్బంది డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ప్రిన్సిపాల్ కమలాకర్ బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థి, విద్యార్థులను ద్దేశించి మాట్లాడుతూ తల్లి దండ్రులు జన్మనిస్తే విద్యార్థుల జీవితాలకు దిశ నిర్దేశం చేసి సన్మార్గంలో నడిపే వారు గురువులని పేర్కొన్నారు.జీవిత పాఠాలు నేర్పడంతో పాటు అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని నేర్పుతారని తెలిపారు.విద్యార్థుల లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ఉన్నత శిఖరాలకు చేరుస్తారన్నారు.ప్రతి విద్యార్థితల్లి దండ్రుల,గురువుల పట్ల గౌరవభావంతో ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కలశాల సిబ్బంది నరేందర్ రావు,ఎం. కరుణాకర్,ఎస్.మోహన్,పి.సునీత,కె. శ్వేత, ఎం. సౌభాగ్య లక్ష్మి,ఎస్.సౌందర్య, సీహెచ్.లావణ్య, థామస్, బి. రమేష్, గౌతమి, నిఖత్ భేగం,ప్రదీప్ కుమార్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గురువుల చేతిలోనే విద్యార్థుల భవిష్యత్తు

## తల్లిదండ్రుల తర్వాత గురువులదే బాధ్యత

## వరంగల్ ఎంపీ కడియం కావ్య

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య) : విద్యార్థుల భవిష్యత్తు గురువుల చేతుల్లోనే ఉంటుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ఆకుతోట ఫంక్షన్ హాలులో డా.సర్వేపల్లి రాధా కృష్ణ పుట్టిన రోజు సంధర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎం.పి కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు తో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి,జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రుల తర్వాత గురువులే బాధ్యత వహించాలని అన్నారు. చిన్నతనం నుండే పిల్లల్లో పెద్ద అయ్యాక ఏమి అవ్వాలో అన్న ఆలోచనను కల్పించి వారిని మంచి మార్గంలో నడిపించేలా చూడాలని అన్నారు. ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన మొదటిసారిగా 30 మంది టీచర్లకు పదోన్నతి కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిదేనని గుర్తుచేశారు. పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వాటిని అధిగమించుటకు యంత్రాంగం కృషిచేసి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన మొట్ట మొదటి సారి





శాసనసభలు 317 జిఓ పై మాట్లాడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లాలో వివిధ గ్రామాలలో డ్రగ్ మాఫియా వ్యాప్తి చెందుతుందని, దానిని అధిగమించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల కంటే ఎక్కువ బాధ్యత వహించవలసి ఉంటుందని గుర్తు చేశారు. పిల్లలకు చదువు తో పాటు వ్యాయామం కూడా ముఖ్యమన్నారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా టీచర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో 59 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన ప్రముఖులచే ప్రతిభా పురస్కారాలు అందించారు. ఉపాధ్యాయుల దినోత్సవం వేదికగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ, జిల్లా సైన్స్ టీచర్ శ్రీనివాస్, జిల్లాలో గుర్తింపు పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థు పాల్గొన్నారు.

## ఆలయ భూములు కబ్జా చేస్తే ఊరుకోం

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



కాశిబుగ్గ 05 సెప్టెంబర్ మేజర్ న్యూస్ (సూర్య): నగరంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాథ స్వామి దేవాలయం లో గురువారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు విచ్చేసి శ్రీ రంగనాథ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొండా మురళీధర్ రావు కు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కొాండా మురళీధర్ రావు మాట్లాడుతూ రంగనాథ స్వామి ఆలయ భూములు కబ్జా చేస్తే ఎంతటి వారినైనా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో రంగనాథ స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వంగరి రవి, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓనీ స్వర్ణలత భాస్కర్, ప్రధాన కార్యదర్శి చిలుపూ రు సురేష్, లీగల్ అడ్వైజర్ సాంబారి ప్రభాకర్, కోశాధికారి సుల్తానా, సమ్మక్క ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, రామాచార్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల నవీన్ రాజ్, అంబి సాంబరాజు, మీసాల ప్రకాష్, భూక్యా మోతిలాల్ నాయక్, 19వ డివిజన్ అధ్యక్షులు దాసరి రాజేష్, కుసుమ సతీష్, కూచన రవీందర్, వేముల నాగరాజ్, గాణిపాక సుధాకర్,సిలువేరు రాజు, రాకేష్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కూరపాటి రోజా, మౌటంశ్రీనివాస్,విరాటి ప్రకాష్ రెడ్డి, రాగుల ప్రసాద్,పిట్టల కోటి,మంచాల సుజన, పల్లకొండ రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

### శారద విద్యాలయం హై స్కూల్ ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ గౌడ్



పరకాల, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్: విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, విద్యార్థులకు దిశ నిర్దేశం చేయడమే కాకుండా వారి భవిష్యత్తుకు మార్గం ని ర్దేశం చేసేది కూడా ఉపాధ్యాయులేనని శారదా విద్యాలయంహై స్కూల్ ప్రిన్సిపాల్ మార్క సత్యానారాయణ గౌడ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ప్రముఖ విద్యాలయమైన శారద విద్యాలయం హై స్కూల్ లో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మది నోత్సవ వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. విద్యా ర్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ సమాజానికి వెలుగు చూపే ఆరని విజ్ఞాన జ్యోతి ఉపాధ్యాయులే అన్నారు. ఋగ్వేదం చెప్పినట్లుగా ఆనో భద్ర, కృతవో యంతు విశ్వత అంటే ఉత్తమమైన భావాలు అన్ని వైపుల నుంచి రావాలని వీటన్నిటిని సర్వాదా కల్పించు వాడు ఉపాధ్యాయులు అన్నారు. కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



## కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య): నిర్మాణంలో ఉన్న కాళోజీ కళాక్షేత్రం పనులలో ఏవైనా అదనపు పనులు ఉంటే వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.





ఇప్పటి వరకు పూర్తయిన పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. కళాక్షేత్రంలో నిర్మాణ పనులకు సంబంధించి పూర్తి చేయడంపై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి అంతా సిద్ధంగా ఉంచాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, ఇతర శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధపడొద్దు..... బాసటగా ఉంటాం



### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ ( సూర్య): బాధపడొద్దు ...బాసటగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన ఎన్ఎన్ నగర్, డీకే నగర్, మైసయ్య నగర్, బాధితులకు నిత్యవసర వస్తువుల సరుకులతో కూడిన కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ వరదల కారణంగా ముంపుకు గురైన బాధితులకు తాత్కాలిక ఉపశమనం చేకురిచే కార్యక్రమాలు కాకుండా వరదలు రాకుండా నిపుణులతో సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. బాధిత కుటుంబాలు ఎవరూ బాధపడొద్దు మీకు ఎల్లప్పుడూ అండగా కొండా దంపతులు ఉంటారని భరోసా కల్పించారు. అలాగే లేబర్ కాలనీలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు బాల్య మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతుండగా వెళ్లి పరా మర్శించి ఆర్థిక సహాయం అంద జేశారు.19 డివిజన్ కాశీబుగ్గలోని శివాలయాన్ని సందర్శించి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మురళీధర్ రావు మాట్లాడుతూ శివాలయానికి సంబంధించి ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. కాశిబుగ్గ బతుకమ్మ బండ్ అక్రమనకు గురైన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు బతుకమ్మ బండ్ స్థలాన్ని కబ్జా చేస్తే చేసిన వారు ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయుడు విద్యార్థులను సన్మార్గంలో నడిపించే శక్తి

### -కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలి

### -పోరిక బలరాం నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(సూర్య): ఉపాధ్యాయుడు విద్యార్థులను సన్మార్గంలో నడిపించే శక్తి అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం 5న గురుపూజోత్సవం సందర్భంగా సమీకృత కలెక్టరేట్ సముదాయ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపిక చేయబడిన ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ పోరిక బలరాం నాయక్, అడిషనల్ కలెక్టర్లు లెనిన్ వత్సల్ టాప్పో, డేవిడ్ పాల్గొని అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్నది ఒక ఉద్యోగం కాదు, ఒక సేవా సంబంధించిన వృత్తి అని ఉపాధ్యాయుడు విద్యార్థులను సన్మార్గంలో నడిపించే శక్తి ఉపాధ్యాయులకు ఉంటుందని, మంచి ఉపాధ్యాయులు జీవితాంతం కొనియాడపడతారని, ప్రతి ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడవాలని, వారు చెప్పిన మార్గంలో ఉపాధ్యాయులు నడుచుకోవాలని, ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించుటలో ఉపాధ్యాయుల కీలక పాత్ర అని, తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే బాధ్యత తీసుకోవాలని అన్నారు. అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పదిమంది కాకుండా ఇంకా జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో మంచి సమాజాన్ని నిర్మించే అవకాశం ఒక ఉపాధ్యాయులకే ఉంటుందని, ఈ వృత్తి ఒక పవిత్రమైనదని, మీరు ఈ వృత్తిలో ఉన్న అందుకు చాలా అదృష్టవంతులని, విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత మీ చేతులపై ఉన్నదని కోరారు. అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ డేవిడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ఉత్తమ సేవలను అందించి, విద్యార్థులు వారి తల్లిదండ్రుల మన్ననలను పొందాలని కోరారు, అలాగే అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించుటలో ఉపాధ్యాయులదే కీలక పాత్రను కొనియాడారు.జిల్లావిద్యాశాఖ అధికారి వి. రాజేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యాశాఖలో జరుగుతున్న ప్రగతిని వివరిస్తూ గత సంవత్సర కంటే ఈ సంవత్సర మరింతగా కృషిచేసి రాష్ట్రంలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం పదిమంది అవార్డు గ్రహీతలకు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, రాము, పుల్ చంద్, శ్రీదేవి ఏసీజీఈ శ్రీరాములు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు లచ్చిరాం, కోఆర్డినేటర్లు విజయ్ కుమారి పూర్ణచందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

### బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### క్షేత్ర స్థాయిలో ఏర్పాట్ల పరిశీలన

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్: నయింనగర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.నయీంనగర్ లో నిర్మిస్తున్న బ్రిడ్జి తుది దశ పనులను కమీషనర్ గురువారం కేత్ర స్థాయి లో పరిశీలించి వేగవంతం గా పూర్తి





చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈ నెల 9 వ తేది రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రిడ్జి ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉన్నందున పెండింగ్ లో ఉన్న పనులతో పాటు సుందరికరణ పనులను శుక్రవారం నాటికి పూర్తి చేయాలని కమీషనర్ ఆదేశించారు. కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ చాడ స్వాతి, ఎస్ ఈ రాజయ్య హెచ్ ఓ రమేష్, ఏ ఈ సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం

గీసుగొండ సెప్టెంబర్5 మేజర్ న్యూస్ (సూర్య): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 136 వ జయంతి ని పురస్కరించుకొని ధర్మరంలోని ఎస్. ఎస్ డిగ్రీ కళాశాలలో రాధా కృష్ణ చిత్ర పటానికి కే.యూ దూర విద్యా కేంద్రం కో ఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేది, వారి భవిష్యత్తుకు బాట వేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజమౌళి, ప్రణయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని వృత్తులలో కెల్లా పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి

### ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్



మరిపెడ,సెప్టెంబర్ 04,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని మరిపెడ ఎంపీపీఎస్ సీతారాంపురం పాఠశాల అధ్యాపక బృందం పూలమాలతో నివాళులర్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్ల పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి అని అటువంటి ఉపాధ్యాయ వృత్తి నుండి అత్యున్నత మైనటువంటి రాష్ట్రపతి వరకు ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను విద్యార్థులందరు ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు,సందీప్ కుమార్, ఆదిలక్ష్మి, కవిత విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి గ్రామంలో వైద్య శిబిరం

### వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారిని సరోజ

చెన్నారావుపేట సెప్టెంబర్ 5 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారిని సరోజ పాల్గొని గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 16 మందికి రక్త నమోనాలను సేకరించినట్లు తెలిపారు. తదనంతరం ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా పంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లింగమూర్తి, ఏఎన్ఎం రమాదేవి, ఆశ కార్యకర్తలు రూపవతి, లత, మాడుగుల లత, ఆయేషా, షాహిన్, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు అగ్రనేత ఏసోబ్‌కు విప్లవ జోహార్లు అర్పించిన మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్: మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యులు, కామ్రేడ్ ఏసోబ్ అలియాస్ రణదేవ్ దాదా బుధవారం జరిగిన ఎన్కౌంటర్ లో వీర మరణం పొందగా గురువారం మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఘన నివాళులు అర్పించారు. కామ్రేడ్ ఏసోబ్ స్వగ్రామం టేకులగూడెం లో అంత్యక్రియలు నిర్వహించగా వినయ్ భాస్కర్ హాజరయ్యారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.



# అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ



నర్సంపేట సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య):వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడువాపు ,రక్త విరోచనాలు, నీళ్ల విరోచనాలు ,జ్వరాలు వ్యాప్తి చెందకుండా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు.గురువారం నియోజకవర్గం లోని దుగ్గొండి, నల్లబెల్లి,ఖానాపేట,ప్రాథమిక, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు నాచినపల్లి, ఖానాపేట వన్, నర్సంపేటలోని డెంగ్యూ కేసులు ఉన్న ఏరియాలలో పర్యటించి వైద్యాధికారులకు సిబ్బందికి తగు సూచనలు అందించారు.ఉద్యోగులు ఇంటింటి సర్వే చేసి రోగగ్రస్తులను గుర్తించి పరీక్షలు చేసి అనంతరం చికిత్సలు అందించాలని,ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఉద్యోగ సమయాన్ని పాటించి హెడ్



క్వార్టర్ లో ఉండాలని హెచ్చరించినారు. ప్రజలు స్వచ్ఛందంగా మురికినీటిని, నిలువ నీటిని తొలగించాలని, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి చేసిన నీటిని కాచి వడపోసిన తర్వాత తాగాలని, వేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలన్నారు.డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఏరియాలలో వైద్య సిబ్బంది, ఎంపీడీవో సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బందిచే మురికి కాలువను శుభ్రం చేయించాలని, ఆంటీ లార్వల్ స్ప్రింగ్ ,ఫాగింగ్ చేయించాలన్నారు.గ్రామాలలో, తండాలలో, తప్పనిసరిగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు వ్యాధులకు రాకుండా అవగాహన కల్పించాలని కోరారు.ప్రతిరోజు గర్భిణీ స్త్రీలను పర్యవేక్షిస్తూ వారిని డెలివరీ కొరకు సురక్షితమైన ప్రభుత్వ దవాఖానలకు పంపించాలని,జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిర్దేశించిన లక్ష్యాలను కూడా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, డిప్యూటీ డి ఎంహెచ్ఓ,సిబ్బంది పాల్గొన్నారు .

# మొగిపురుగు నిర్మూలనకు లింగకర్షక బుట్టలను వినియోగించాలి

## జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్

గణపురం సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: వరి లో కాండం తొలిచే పురుగు ( మోగి పురుగు ) లో నిర్మూలనకు లింగకర్షక బు ట్టల ను వినియోగించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ అన్నారు. గణపురం మండలంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్, వ్యవసాయ శాఖ జయశం కర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యం లో గురువారం భారతీయ వరి పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన లింగాకర్షక బుట్టలు వినియోగంలో వరి సాగు చేసే అభ్యుదయ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ మొగి పురుగు పర్యవేక్షణ నియంత్రణ కొరకు నెమ్మదిగా విడుదల చేసే ఎర కల్గిన లింగకర్షక బుట్టలను రైతుల పొలాల్లో పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ రైతులకు సూచనలు చేశారు. ఖరీఫ్ లో మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని ఈ పురుగుల వల్ల గింజ తాలు ఏర్పడి దిగుబడి పై ప్రభావం చూపే అకాశం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు నూతన పరిజ్ఞానం తో లింగకర్షక బుట్టలను అభివృద్ధి చేయడం జరిగిందని ఇవి పంట కాలం మొత్తం పురుగుల ఉధృతి తెలుసుకోవడం కోసం నివారణ కోసం వాడుకొవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరుపతి రెడ్డి,ప్రశాంత్ రాంబాబు గౌడ్ రమేష్ పూజారిబాబు మాదాసు అర్జున్ కార్తీక్ తిక్క రవి లు పాల్గొన్నారు.



## మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయాలి

### పరకాల గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్

పరకాల, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్: పరకాల పట్టణంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలందరూ మట్టి గణపతి విగ్రహా లను ఏర్పాటు చేయాలని పరకాల గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ పిలుపు నిచ్చారు. హిందుత్వ భావనలు పెంపొందేలా భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి వీధికి గణపతిని ఏర్పాటు చేయాలని, ప్రతి మండపాన్ని సుందరంగా ముస్తాబు చేయాలని కోరారు. ప్రతి వీధికి ఒక గణపతిని ఏర్పాటు చేయాలని, ప్రతి మండపాన్ని సుందరంగా ముస్తాబు చేయాలని కోరారు. పరకాల గణేష్ ఉత్సవ సమితి తరుపు నుండి ప్రతి మండపానికి ఓం ధ్వజం జెండా ఇస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో పరకాల గణేష్ ఉత్సవ సమితి సభ్యులు బండి సారంగపాణి, ఆర్పి జయంత్ లాల్, కొలుగూరి రాజేశ్వర్ రావు, గందె వెంకటేశ్వర్లు,తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తోట రవీందర్, బెజ్జంకి పూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్య సామాగ్రి పంపిణీ చేసిన ఎస్ఐ సురేష్



వేలేరు సెప్టెంబర్ 05 సూర్య న్యూస్: మండలంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు ,ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ బాలికలు మౌనం వీడి ధైర్యంగా ఉండి వారి లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని బాలికలకు ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని ఎదుర్కోవాలంటే చైతన్య వంతులు కావాలని అవసరమైతే తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని సూచించారు. బాలల చట్టం గురించి సమస్యలు ఉన్న బాలబాలికలు 1098 చైల్డ్ లైన్ మరియు టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.అనంతరం 50 మందికి విద్యార్థులకు పాకెట్ డిక్షనరీ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హలో విద్యార్థి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



జఫర్ గడ్, సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల 10న హలో విద్యార్థి చల హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిరికొండ అర్జున్ అన్నారు. గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా 8350 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారి 9 నెలలు అవుతున్న కానీ ఇప్పటి వరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నీ నియమించక పోవడం సిగ్గు చేటని ఆయన అన్నారు.. ఈ నెల 10 తేదీన జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు.